


నిరంజనం మెడిసిన్ (స్పెషలియర్) చదువుతున్న కుర్రాడు.

అందంగా వుంటాడు అతని మనసూ అంతకంటే అందంగానూ వుంటుంది

అందర్లానే అతనికీ కోర్కెలున్నాయి

కార్లలో తిరగాలనీ (నాలుక్కార్లు కొనగల తాహతు అతనిది) ఏర్ కండిషన్డ రూమ్‌లో హాయిగా వుండాలనీ అతనికి లేదు!

అతని కోర్కెలూ, అతని సరదాలూ చాలా స్వల్పమైనవి అంచేత—

అతనెప్పుడూ ఆ కలల్లోనే కరిగి పోతాడు వాటినే మనసారా కావాలని కోరుకుంటాడు.

ఈ కథలో నిరంజనంతో పాటు రాధ అనే ఓ ఆడకూతురు, సదానందం అనే మరో కుర్రాడునూ వస్తారు వాళ్ళనూ అతనితోపాటు చదువుతున్న వారేనూ.

రాధ — ఓ వెన్నెలరేఖ. గులాబీల పరిమళం గలగలా పారే సెలయేరు మత్తుగా నవ్వగలదు, నవ్వించగలదు. అందరితోనూ అందంగా, చనువుగానూ మాట్లాడగలదు!

ఆ వెన్నెలరేఖను సొంతం చేసుకోవాలని చాలా మంది చాలా రకాలుగా కలలుగన్నారు. ఆశించారు. ఆ గులాబీల పరిమళాన్ని శరీరం నిండా పులుముకోవాలని ఆత్రుత చెందిన వారూ వున్నారు గలగలా పారే సెలయేటిలా గుక్క తిప్పుకోకుండా ఆమె మాట్లాడుతుంటే గుడ్లప్పగించిన వారూ వున్నారు!

హాయిగా, తియ్యగా, నిర్మలంగా వున్న ఇంతందమైన రాధనుగురించి చాలా రకరకాల కథలు చాలా మలుపులు తిరిగాయి.

ఈ రకమైన ముద్ర పై కోవకి చెందిన ప్రతి ఆడకూతురికీ లభ్యమవుతుంది దీన్ని కాదనే వారెవరూ వుండరు. నిజం ఇది!

* * *

సూర్యుడు పశ్చిమదిశలో కృంగి పోతున్నవేళ, సముద్రం నుంచి చల్లని గాలులు వీస్తున్న సమయంలో బీచ్ వొడ్డున ఇసుకలో రాధ వయ్యారంగా కూర్చునుంది ఆమె పక్కన ఓ యువకుడు కూర్చుని ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకుని మాట్లాడుతున్నాడు మధ్య మధ్య ఇద్దరూ చల్లని గాలికన్నా హాయిగా నవ్వుకుంటున్నారు.

చీకటిపడి పోయింది బీచ్ కొచ్చిన జనం వెళ్ళిపోయారు. ఫర్లాంగ్‌కో జంట చొప్పున కొందరు ప్రేమికులు గుసగుసలాడుకుంటున్నారు

అక్కడ రాధ మైమరచి అతని వొడిలో తలదాచుకుంది అతను అతి సున్నితంగా ఆమె ముంగుర్లని సవరిస్తూ మెల్లిగా మాట్లాడుతున్నాడు

'రాధా! నువ్వు నా దేవతవు నా గుండెల్లో అతి పవిత్రమైన చోటు చేసుకున్న దేవతవు మన ఈ అనురాగాన్ని ప్రేమనూ చూసి ఈలోకం ఈర్ష్య చెందితే చెందనీ. 'ప్రేమ' అనే పదార్థానికి కొత్త నిర్వచనాన్ని మనం సృష్టించాలి, నీ అడుగులో నా అడుగై ఇద్దరం దూర దూరాలకు వెళ్ళిపోదాం'

రాధనవ్వి—

'పిచ్చివాడా! నామీద నీకింత ప్రేమ పనికిరాదు ఈ ప్రేమ ఎప్పుడు పుడుతుందో ఎప్పుడు చస్తుందో తెలీదు ఇదో మత్తు పదార్థం రంగులరాట్నంలా గిరగిరా తిప్పుతుంది. ఒకచోట గభాలున పడేస్తుంది. ఈ మత్తులోపడి సర్వస్వాన్ని పోగొట్టుకో కూడదు మనం—ఎప్పుడూ ఇలాగే వుండిపోదాం, అంతకంటే ఏమీ ఆశించొద్దు'

అంది.

'రాధా!' అన్నాడు చలించిపోతూ.

'అవును రాధనే నాకు ఈ మనుషుల మీద నమ్మకాలు కొన్ని వున్నాయ్, వివాహం అదొక యమకూపం, అందులో పడి మండి పోలేను అది నావల్ల కాదు'

చాలాసేపు నిశ్శబ్దం—

రాధనవ్వి—

'నా గురించి ఆలోచిస్తున్నావా? ఆలోచించకు, నీమతి చెడుతుంది. నేనెవరికీ అర్థం కాని ఆడపిల్లని' అంది.

'రాధా! ప్లీజ్ నువ్వలా మాట్లాడకు ప్లీజ్ ఇంకెప్పుడూ అలా మాట్లాడకు రాధా'

రాధ అతనిభుజంమీద చేతులువేసి—

'ఎప్పుడూ ఆడదానిముందలా పిరికివాడిగా మాట్లాడకు. దెబ్బతినేయగలవ్ ఇప్పుడు నామీదున్న 'స్త్రేమ మరోరోజు వుండకపోవచ్చు. కారణమంటావా? ఏకారు కిందోపడి నాకాలు విరిగి కుంటిదాన్ని కావొచ్చు జ్వరంలో మాటపడిపోనూవచ్చు అంతకంటే భయంకరంగా స్ఫోటకం పోసి ఈ అందమైన శరీరం వికృతమైపోనూ వచ్చు. అప్పుడు నువ్వు నన్ను ఇదివరకటిలా ప్రేమించగలవా? నీ వొడిలో తలదాల్చుకోనిస్తావా? నో! నువ్వలా చెయ్యలేవ్ ఏ మగవాడునూ చెయ్యలేడు కాదంటావా?' అంది

'వొద్దురాధా! వొద్దు! నువ్వంత భయంకరంగా మాట్లాడొద్దు!

'చూశావా? మాటల్లోనే వొణికిపోతున్నావ్ నిజంగానే జరిగితే నానుంచి పారిపోకుండా వుండగలవా? వొద్దు నన్ను గోలొద్దు మనిద్దరం దూరంగానే విడిపోదాం.'

రాధ అతన్నుంచి విడిపించుకుని ఆ చీకట్లో వొంటరిగా నడుస్తూ వెళ్లిపోయింది!

మరో రోజు రాత్రి—

రాధ వొంటరిగా సినిమాకెళ్ళి వొస్తోంది నడుచుకుంటూ. చాలాదూరం వచ్చేసరికి జనం ఎవరూ ఆ ప్రాంతంలో లేదు

చిక్కు చిక్కుమంటూ రాత్రి కురుస్తోంది. ఆరాత్రికి ఆకాశంలో నక్షత్రాలు కాపలా కాస్తున్నాయి ఈదురుగాలి రివ్వున వీస్తోంది

రాధ పమిట చెంగు నిండుగా కప్పుకుని నడుస్తోంది. హఠాత్తుగా ఒకచోట ఆగిపోయింది ఎదురుగా ఓమానవా కారం వికటంగా నవ్వుతో నించుంది.

'ఎవర్నువ్వు?' రాధ ధైర్యంగా అంది.

అతను పెద్దగా నవ్వి—'నే నెవర్నో తెలీదా? నాలోవున్న సహనాన్ని మంచితనాన్ని మంటగలిపిన విషగుళికవు కదూ నువ్వు' అన్నాడు

'అడ్డుతొలుగు'

'తొలగనురాధా! నీ ప్రేమకోసం చల్లని నీ చూపుకోసం పరితపించి ఎన్నో ఉత్తరాలు రాశాను ఒక్కదానికీ నువ్వు బదులు రాయలేదు. నీ మౌనంతో నా బంగారు బ్రతుకంతా తినేశావ్. ఈరాత్రి నిన్నొదలనుగాక వొదలను నువ్వు నాదానివి కావాలి'

రాధ విలాసంగానవ్వి—

'ఓహో! ఇంతకాలం అజ్ఞాతంగా ఉత్తరాలురాసి కనుపించకుండా తిరిగిన మగధీరుడవా చిట్టీ! జోహార్ ప్రేమికుడా! జోహార్! నువ్వెంతగా ప్రేమించావో తెలుస్తూనేవుంది అంత గాఢంగా ప్రేమించిన వాడివి ఒక్కసారైనా ఎదుటకొచ్చి—

'రాధా! నిన్ను ప్రేమిస్తున్నాను రాధా! అని అన్నావా?

నీది పిరికిగుండె,' అంది.

'రాధా! యూనివర్శిటీలో నాకు మంచివాడని పేరుంది ఆపేరుకు రాత్రితో సమాధి కట్టాలనుకున్నాను నేను చెడ్డవాడినిగానే వుండిపోతాను ఫర్లేదు ఓ అందమైన ఆడకూతురు కోసం ఆ మాత్రం బిరుదు పొందడం పాపంకాదు!'

'ఇది డ్రామాకాదు మిస్టర్ నటించకు నాకోపం ఇక్కడ్నుంచివెళ్లిపో. ఈరోడ్డు మీద జనం ఎవరూ లేరనుకోకు చుట్టూ ఇళ్ళు చాలావున్నాయ్ వాళ్ళందనీ పిలిచి నిన్నల్లరి చెయ్యడం నా ఉద్దేశ్యం కాదు, మర్యాదగా వెళ్లిపో!'

'వెళ్లను. నిజం రాధా! నీకోసం నా హృదయాన్ని విశాలం చేసుకున్నాను నాగది కిటికీలూ, పుస్తకాలూ నీపేరుతోనే నిండిపోయాయి నీ కలల్తో పిచ్చివాడ్నయ్యాను చదువులేదు ఆకలిలేదు.'

'చిట్టిబాబూ! నువ్విప్పుడు సినిమాకెళ్లొస్తున్నావను కుంటాను ఇంకా మత్తొదిలుండదు నువ్వు హీరోవీకాదూ, నేను హీరోయిన్నీకాదు బుద్ధిగా చదువుకో. నిన్ను చూస్తుంటే జాలేస్తోంది సో' అంది.

'రాధా! నన్ను కించపరచకు నిన్నిప్పుడేమయినా చెయ్యగల్ను నీ మాటల్తో నన్ను ఖంగారు పెట్టకు ఇంతసేపూ నా మంచితనాన్నీ, సహనాన్ని పరీక్షించావ్ నాతోరా సరదాగా వెళ్లిపోదాం' చెయ్యి పుచ్చుకున్నాడు దగ్గరగా తీసుకుని ముద్దు పెట్టుకో బోయాడు.

రాధచెయ్యి విగిలించుకుని—

'ఛీ! నువ్వొట్టిరోగ్‌వి అయినా ఆడదానితో చెంపదెబ్బ తినలేదు కాబోలు రుచిచూడు' అంటూ అతని చెంప వాయించేసింది

'రాధా' అన్నాడు కోపంగా.

'అవున్ రాధనే, చెంపదెబ్బ తియ్యగా వుందా చేదుగావుందా చిట్టిబాబూ'

అతను చెంపను తడువుకుంటూ—

'చేదుగా వుందిరాధా! ఈ చెంపదెబ్బ అనుభూతిని కలకాలం నాలో దాచుకుంటాను ఓ మంచివాడ్ని నీ అందంతో విలన్‌గా మార్చేశావ్' అన్నాడు.

ఇంతలో ఆరోడ్డంట చిన్నకారుమోత, వెల్తురు వడడంతో అతను గబగబా అంగలు వేసుకుంటూ ఎటో వెళ్లిపోయాడు!

ఇవి రాధగురించి చెప్పుకుంటున్న రెండు కథలు రాధ ధైర్యం గురించీ, మాట తీరును గురించీనూ ఇటువంటి కథలు చాలావున్నాయి. పై సంఘటల్ని చాలామంది చూశామన్నారు ఏది ఎంత వరకు నిజమో ఎవరికీ తెలీదు!

అందుకే రాధంటె అందరికి—

రోహిణి కార్తెలో మంచిపిల్ల దొంక్కమైళ్ళ కొద్ది పరుగెత్తుతున్నట్టూ, విమానంలోంచి పారచూట్ లేకుండా దిగుతున్నట్టుగానూ వుంటుంది!

* * *

అవును, ఏమండీ రామారావుగారూ! ఏమిటలా గడ్డం కింద చెయ్యి ఆన్చి క్యాలండరుకేసి చూస్తూ తీవ్రంగా ఆలోచిస్తున్నారు? ఇంకెన్ని రోజుల్లో రాధను పత్రిక్కి పంపగల్నని? రాయండి మీకేం ఫర్లేదు మీ ఊహల్లో, మీ మనసులోనే నున్నాను ఈ కథ తిరిగిరాదు ఎందుకంటే రాధ అందంగానూ నవ్వగలదు, మాట్లాడనూ గలదు. ఇంతకంటె ఇంకేం

కావాలి? ఆగడ కింద చెయ్యి తీసేయ్యాలి.' అంది. రాధను ఆసాంతం పూర్తిగా వుంచ గుర్తు పట్టి.

* * *

నిరంజనం క్లాసులోంచి వరండాలోకి రాగానే రాధ కనిపించింది. రాధ అతని దగ్గరకొచ్చి—

'హలో డాక్టర్! క్లాసుఅయిందా?' అంది.

అయినట్టు తలూపాడు.

'చాలా డల్‌గా కనిపిస్తున్నావు? ఏమిటి సంగతి?'

నిరంజనం నవ్వి-'ఏమీలేదు' అన్నాడు—

'ఇప్పుడు ఏకేం పనేదుగా అలా వెళ్లి కొండ మీద కూర్చుని సముద్రాన్ని చూస్తూ కబుర్లు చెప్పుకుందాం'

ఇద్దరూ వెళ్లి కూర్చున్నారు

'ఏమిటో నిరంజనం! తెలిసిన దగ్గర నుంచీ ఒకటే బిజీ. మనకేం కావాలో మనకే స్పష్టంగా తెలీదు ఏదో అసంతృప్తి.'

రాధెప్పుడూ ఇలా మాట్లాడగా అతను చూడలేదు ఆశ్చర్యంగా రాధను చూస్తుండి పోయాడు

'ఆశ్చర్యపడకు నిరంజనం నాకెప్పుడూ సరదాగానూ కులాసాగానూ వుండాలనిపిస్తుంది అలా వుండగలగడం ఈ బతుకో గ్లామర్ ఎంత సుఖంగా బతుకుతున్నామని అనుకున్నా ఎప్పుడో ఒకప్పుడు మనిషి ఏడవక మానడు. గుండె కార్నర్‌లో విషాదం దాగి వుంటుంది'

# ఒక ప్రేక్షక కథ

(రాధా! నువ్వు చాలా మాట్లాడగలవ్ రాధా! నా దగ్గరిలా మాట్లాడకు మనిద్దరం ప్రేమకథలు చెప్పుకుందాం కాశ్మీరపు ఉద్యానవనాల్లో విహరిద్దాం ఒకరి నొకరం కళ్లతో పలుకరించుకుందాం వెన్నెల్లో మల్లెల పాన్పుమీద పవళించి మైమరచి పోదాం అనురాధా! ఇదే నేను మనసారా నీతో కోరుకుంటున్నాను.)

'నిరంజనం! నువ్వు నాకు నచ్చిన ఫ్రెండ్‌వి నేనేం చెబుతున్నా వింటూ కూర్చుంటావ్. నీ సంగతులేవీ చెప్పవ్ చెప్పు నిరంజనం చెప్పు'

(ఏం చెప్పను రాధా! ఎలా చెప్పను నిన్ను పెళ్లిచేసుకుంటాను రాధా! ఈ సంగతి చెప్పలేకపోతున్నాను నువ్వు నా గుండె విరిగేలా అన్నీ విను రాధా! నీపేరే స్మరిస్తూ వుంటాను నీతో ఎన్నెన్నో చెబుదామనుకున్నా చెప్పలేను నువ్వంటె ఏవిధమైన భయం, సంకోచం కారణం చెప్పలేను అంతే రాధా! 'కొన్నింటికి కారణాలు చెప్పలే-' క్షమించు రాధా!)

'ఏం చెప్పను రాధా! నువ్విలాగే కబుర్లు చెప్తే నిన్ను చూస్తూ గడిపేస్తాను'

రాధ నవ్వి-

'అయ్యా! మహానుభావా! నువ్వా మొదలెట్టావ్ సరేసరి ఈ చదువైపోయిన తర్వాత ఏం చేద్దామనుకుంటున్నావ్' అంది.

'నువ్వేంచేద్దామనుకుంటున్నావో చెప్పు రాధా?'

రాధ వింతగా నవ్వి—

'భలేవాడివి నిరంజనం! ఈ ప్రశ్న ఒక ఆడదాన్నా అడిగేది? ఆడదంటే ఏమిటో తెలుసా? పెద్దలు నిశ్చయించిన పెళ్లి చేసుకోవడం, ఆనందంగా సంసారం చెయ్యడం, పిల్లల్ని కనడం పెంచడం ముసలాళ్లైపోవడం' అంది.

నిరంజనం పులిక్కిపడ్డాడు రాధను చూశాడు. ఇంకా నవ్వుతోంది.

(వొద్దు రాధా! ఇంకా నవ్వకు. నువ్వు చాలా మారిపోయావ్ నేనూహించుకున్న రాధకంటే చాలా ఎత్తులోవున్నావ్. ఎన్నో అనుభవాల్ని, కష్టసుఖాల్ని జీర్ణించుకుని వయస్సు మళ్లిన వ్యక్తిలా మాట్లాడుతున్నావ్ రెండే రెండు వాక్యాల్లో అరవై ఏళ్ల జీవితాన్ని చెప్పావ్).

నిరంజనం నవ్వి—

'ఎన్నో అనుభవాల్ని పొందిన దానిలా మాట్లాడుతున్నావు' అన్నాడు

'మనకళ్లెదుట జరిగే వాటిని గురించి మాట్లాడ్డానికి అనుభవం అక్కర్లేదు నిరంజనం కాస్త ఆలోచిస్తే చాలు అన్నీ అర్థమవుతాయి'

(నాకూ ఎన్నో చెప్పాలనివుంది. నీకంటే ఎక్కువే చెప్పగలను అయినా, చెప్పలేను నీముందు ఓడిపోవడమే నాకిష్టం రాధా!—ఐ టేకిట్ ఏ ప్లెజర్! నన్నూ మాటల్లో చేతకానివాడిగా ఊహించుకో కు. నీ 'హజ్‌బెండ్'నయిన తర్వాత చూడు రాధా నన్ను'. నువ్వాశ్చర్యపోగలవ్.)


'నీకేం నిరంజనం! అందంగావుంటావు. బోల్డాస్థి అమెరికావెళ్లి చదవ్‌గలవు. అంతకంటే మంచి మనిషివి'

ఈ మాటలకు నిరంజనం హాయిగా గాలి పీల్చుకున్నాడు

(చాలు రాధా! చాలు క్వాలిఫికేషన్ నాకు. నిరంజనం అనే కుర్రాడి, అతి మంచి తనాన్ని, అస్తినీ గుర్తించావ్. అతిలోక సుందరివైన నీనుంచి ఆమాత్రం మాట చాలు)

'నాకు చాలా కలలున్నాయ్ రాధా! అవన్నీ ఫలిస్తే చాలు. నాసుందర ప్రపంచమంతా పచ్చగా వుంటుంది.'

'నువ్వో కలల మనిషివి. దాటికోసం



ప్రకాశిస్తుంది. తప్పకుండా నీ హృదయంలో వెలుగు నిండుతుంది'

ఆరాత్రి వాళ్ళ గదిలో నిరంజనం కులాసాగా సదానందంతో మాట్లాడాడు.

'యస్ మిస్టర్ సదానందం.'

'నువ్వూ రాధా కొండమీదకెళ్ళి సరదాగా గడిపారు'

'చాలా ఆనందంగా మాట్లాడుకున్నాం.'

'నువ్వు రాధని ప్రేమిస్తున్నావ్'

నిరంజనం బిగ్గరగానవ్వి—

'అవును సదానందం! రాధ కూడా నన్ను ప్రేమిస్తోంది ఇది నువ్వు గుర్తించాలి' అన్నాడు.

'నిరంజనం! నువ్వు నా ఫ్రండ్‌వి రాధను గురించి చాలా కలలున్నాయ్ వాటినన్నిటినీ అవతలకు నెట్టి ఆమెను ప్రేమించానడం ...,

'కాదు సదానందం! ఓ అందమైన ఆడకూతురికి ఆ మాత్రం కథలు తప్పని సరిగావుంటాయ్ ఇది రూల్ వాటిని మనం సీరియస్‌గా తీసుకో కూడదు రాధ నన్ను కదిలించింది. ఒక అప్సర ఒక యువకుడ్ని పట్టుకుని—

'నువ్వు మంచివాడివి, అందగాడివి, ఆస్తిపరుడివీనూ అంటే, మనస్సెంత హాయిగా వుంటుందో తెలుసా? నీకు తెలిదు. రాధ పై మాటలు నన్నుద్దేశించి అంది మగాడి కంతకంటే పెద్ద సర్టిఫికెట్ ఇంకేమి అక్కర్లేదు'

# ఒక ప్రేమ కథ

'ఒక యువతి మనల్నిచూసి నవ్వినంత మాత్రాన ప్రేమించినట్లు కలలు గనకూడదు'

నిరంజనం నెమ్మదిగా వెళ్ళి సదానందం భుజంమీద చెయ్యివేసి ముఖంలోకి సూటిగా చూసి—

'నా సంతోషానికి జెలసీ చెందుతున్నావా? సదానందం, నాకు బోల్డు కోర్కెలున్నాయ్ నాక్కాబోయే భార్య అందంగా వుండాలి మత్తుగా మాట్లాడాలి నే నామెవొడిలో తలవాల్చి మైమరచిపోతూ గడిపెయ్యాలి నా దేవతతో సుందర స్వప్నాలలో తేలిపోవాలి. నా ఆనందంలో ఆనందమై, విషాదంలో విషాదమై నాలో కరిగి, పోవాలి అటువంటి భార్య నాక్కావాలి సదానందం ఇవన్నీ రాధలో చూసుకున్నాను' అన్నాడు.

'నీలాటి అనుభవం లేనా నాకూ కావాలని పిస్తోంది నిరంజనం. నువ్వు దృష్టవంతుడివి జాతకుడివి.'

'ఓ అందమైన సాయంత్రం మలయ పవనుడు హాయిగా వీస్తున్నప్పుడు నీరెండ రాధ ముఖంమీద పడి మెరుస్తున్నప్పుడా రాధ నడిగేస్తాను సిగ్గుపడి తలొంచు కుంటుంది ఆ ముఖాన్ని నా చేతుల్లోకి తీసుకుని రాధను కౌగిలించుకుంటాను ఈ సుందర దృశ్యాన్ని చాలాసార్లు కావాలని కలలు గన్నాను' ఆశీర్వదించు సదానందం ఆశీర్వదించు నన్ను.'

'నిరంజనం! నీకా అదృష్టం పట్టాలని కోరుతాను ముఖమల్ తివాచీమీదా, పువ్వుల మీదనూ నీ జీవితం గడిచిపోవాలని కోరతాను నీ హృదయంలో కోటి వెన్నెల కాంతులు ప్రకాశించాలనీ కోరతాను,'

'చాలు సదానందం ఈ ఒక్క ధైర్యం, ప్రోత్సాహం చాలు రాధను అతి తేలిగ్గా అడిగేస్తాను నాలుగైదు రోజుల్లో నీకు శుభవార్త చెప్పేస్తాను ఎవరూ పొందలేని రాధను నా సొంతం చేసుకోబోతున్నాను నాకెంతో ఆనందంగానూ వుంది ఈరాత్రికి హాయిగా, తృప్తిగా నిద్రపోతాను'

అతనన్నట్లుగానే ఆ రాత్రి హాయిగా నిద్రపోయాడు!

* * *

రాధ క్లాసునుంచొస్తుండగా గేటు దగ్గర నిరంజనం ఆపి—

'రాధా! బీచ్‌కెళ్ళి చల్లని గాలిలో చల్లగా మాట్లాడుకుందాం' అన్నాడు

రాధ, నిరంజనం ముఖంలోకి చూసి నవ్వి—

'పద' అంది

ఇద్దరూ నడుచుకుంటూ చాలా దూరం వచ్చేశారు దార్లో ఏవేవో పనికిరానిమాటలు మాట్లాడుకున్నారు ఓచోట ఇసుకలో కూర్చున్నారు మనుషుల అలికిడి లేదు సముద్రపు కెరటాల అలజడి ఆందోళనగా కాకుండా లయబద్ధంగా వుంది

రాధ మోకాళ్ళమీద తల ఆన్చి ఇసుకలో పిచ్చిగీతలుగీస్తూ—

'చెప్పు నిరంజనం! ఏదో చెప్పాలను కుంటున్నావ్' అంది

'అవున్ రాధా, చెప్పేస్తాను రాధా, చెప్పేస్తాను రాధా!' అన్నాడు

రాధ వెన్నెల కురిసినట్లుగా నవ్వి—


'భలేవాడివి ఎందుకలా కలవర పడుతున్నావ్' అంది

'కలవరంకాదు రాధా! నీ ప్రక్కన కూర్చుంటే కలిగే గగుర్పాటు

'అవున్ రాధా! నిన్ను ప్రేమిస్తున్నాను. నీవొడిలో తన్మయత్వంతో మరచిపోని!'

'నిరంజనం!' అంటూ సెలయేటిలో గులకరాళ్ళు దొర్లినట్లుగా నవ్వింది.

'నువ్వలా నవ్వకురాధా! నాకు దిగులుగా వుంటుంది, ప్లీజ్ వొద్దురాధా వొద్దు,



వచ్చొద్దు'

'నీ ప్రేమను వెల్లడించడానికి మైలు దూరం నడిపించి తీసుకొచ్చావా?

ఇదేమన్నా సినిమాలో ఔట్‌డోర్ షూటింగను కున్నావా?'

రాధ లేచి చేతులకంటుకున్న ఇసుక దులుపుకుని—

'పద నిరంజనం' అంది.

* * *

పరీక్ష లయిపోయినై. రాధను రెండు సార్లు కల్సుకున్నాడు నిరంజనం. ఇదివరకు రాధ ఎలా మాట్లాడేదో ఇప్పుడూ అలాగే మాట్లాడింది—ఏమీ జరగనట్లుగా, చలాకీగా, హుందాగా అందంగా.

నిరంజనం మటుకు చాలా ఇబ్బంది పడిపోయాడు.

రాధ ఏ సమాధానమూ చెప్పలేదు! సెలవుల్లో రాధకు ఉత్తరం రాద్దామనుకున్నాడు. సదానందానికి రాధ విషయం అడిగినా ఏమీబదులు చెప్పలేకపోయాడు!

నిరంజనం ఇంటికెళ్లి పోయాడు. రాధకు ఉత్తరం రాద్దామని అనుకున్నా రాయలేకపోయాడు. ఏదోవెల్తి అతని ఉద్దేశాన్ని తినేసింది.

ఆరోజు తను రూమ్‌లో పడుకునుండగా పోస్ట్‌మాన్ రెండుకవర్లు ఇచ్చివెళ్లాడు. ఒకటి రాధదగ్గర నుంచి!

నిరంజనం చించి చూశాడు.

క్షణంపాటు మ్రాన్పడిపోయాడు.

అది రాధ పెళ్లి తాలూకు శుభలేఖ! వరుడు సదానందం!

నిరంజనం ఆత్రంగా రెండోకవరు చించి చదివాడు.

నిరంజనం!

'ఇది నాపెళ్లిపిలుపు. రాధ నాకాబోతున్న భార్య.

రెండు సంవత్సరాల క్రితమే మేమిద్దరం పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం.

రాధనుగురించి చాలా రకాలైన కథలున్నాయని నాకూతెలుసు. ఆమెంటే నాకెప్పుడూ అనుమానంలేదు. అయినా, ఒక్కోసారి వాళ్లూవీళ్లూ రాధనుగురించి చెప్పుకుంటూ వుండగా విని అనుమానించవలసి వచ్చేది.

కాని ఎప్పటికప్పుడు రాధ నాకన్ని విషయాలూ చెప్తుండేది. నీ విషయంలో రాధ తన నిర్ణయాన్ని మార్చుకుంటుందనుకున్నాను. నువ్వు అందగాడివి, ఆస్తిపరుడివి. కోరిన సుఖాలన్నీ నీనుంచామెకు లభ్యంకాగలవు.

నువ్వు ప్రేమించినట్లు చెప్పిన రాధ నిన్ను కాదంది.

ఇంత నిర్మలమైన రాధను ఎలా వొదులుకోగలను? రాధ నిన్ను తప్పకుండా పెళ్లికి రమ్మంది. నీకు శుభలేఖకూడా పంపుతానంది.

నిరంజనం! మనం స్నేహితులం. ఈ ఒక్క సంఘటనతో మనస్నేహం తెగిపోవడం నేను భరించలేను. నిజం నిరంజనం! మనస్సులో ఏమీ పెట్టుకోకు ఒక విధంగా నేను మిత్రద్రోహిని కాదనను. ఈవిషయం నీకు ముందే చెప్పివుంటే ఇలా జరిగేది కాదేమో.

మా పెళ్లికివచ్చి మమ్మల్ని ఆశీర్వదించు.

నీ

సదానందం.

నిరంజనం ఆ ఉత్తరం శుభలేఖా ఒకే కవర్లోపెట్టి వేదాంతిలా నవ్వుకున్నాడు! ●


సువాసనలు వెదజల్లే, మీకు సొగసు సమకూర్చే పామోలీవ్ లవెండర్ టాల్క్

మీకు నచ్చే సువాసనలు మీ కోసం తిరిగి సృష్టించ బడ్డాయి ! ప్రపంచ సౌందర్య కేంద్రాలనుంచి, గతంలో సులభంగా దిగుమతి అయ్యే సువాసనల గురించి మీరు ఇక కలలు గంటూ కూర్చో నక్కర్లేదు. ఈ నాడు పామోలీవ్ లవండర్ టాల్కంతో, దానిలో కలసిన సువాసనలతో మిమ్మల్ని ముంచెత్తుకో గలరు. పామోలీవ్ లవండర్‌ను వళ్లు అంతా జల్లుకొని సొగసుగా వుండండి.

పామోలీవ్ లవెండర్ టాల్క్‌తో ఎప్పుడూ తాజాగా పరిమళ లావణ్యంగా వుండండి




ఇంకా, పామోలీవ్ టాల్క్ డీలక్స్ 17 మనోహరమైన సువాసనలు కలిగి ఉన్నది

PT.G.9.TEL